కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి..

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

- నిజామాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ ధ్యేయం
- గూపన్ పల్లి, ముబారక్ నగర్ డివిజన్లో రెండు కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

నిజామాబాద్, ప్రజాబాట: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని నిజామాబాద్ కార్పొరేషన్ లోని గూపాన్ పల్లి డివిజన్లో కోటి రూపాయల పనులకు, ముబారక్ నగర్ డివిజన్ మరో కోటి రూపాయల అభివృద్ధి పనులకు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. గూపనపల్లి డివిజన్లో సీసీ రోడ్లకు, కల్వర్టులకు, డ్రైనేజీలకు కలిపి కోటి రూపాయలు నిధులతో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గంగస్థాన్ ఫేజ్ 2 లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూపన్ పల్లి డివిజన్ అభివృద్ధికి అన్ని విధాల హామీ ఇచ్చారు. మంచినీటి వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం భూమిని గ్రామస్తులు సేకరించి, ఇస్తే వెంటనే నిర్మాణం కోసం పనులు చేపడతామని అన్నారు. గంగస్థాన్ ఫేజ్ 2 లో రోడ్లు డ్రైనేజీలు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే చేపట్టామని అన్నారు. గుపన్ పల్లి డివిజన్ కి ఇప్పటివరకు 6 కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేశారు. గత ప్రభుత్వం గుపన్ పల్లి ని మర్చిపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లో గుపన్ పల్లి కి 6 కోట్ల నిధులు అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి అందుతున్నాయని ఆయన అన్నారు. అనంతరం ముబారక్ నగర్ డివిజన్లో ఏర్పాటుచేసిన కోటి రూపాయలు నిధులతో డ్రైనేజీ సిసి రోడ్లు కల్వర్టులకు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా లక్ష్మీ ప్రియ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. ముబారక్ నగర్ డివిజన్ కి ఇప్పటివరకు ఐదు కోట్ల నిధులు మంజూరు చేసి వివిధ రకాల పనులు చేపట్టమని అన్నారు. ప్రస్తుతం కోటి రూపాయలతో ముబారక్ నగర్ లోని లక్ష్మీ ప్రియ నగర్, జనప్రియ నగర్, వివిధ కాలనీలలో సీసీ రోడ్లు కల్వర్టులు డ్రైనేజీ కొరకు కోటి రూపాయల నిధులతో శంకుస్థాపన చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ముబారక్ నగర్ డివిజన్లో అభివృద్ధి పథంలో నడిపించడమే నా ధ్యేయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రెండు సంవత్సరాల్లో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, ప్రతి పేదవాడికి ప్రతి సంక్షేమ పథకం అందాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం

రాగానే మహిళలకు పెద్దపీట వేసిందని, వడ్డీ లేని రుణాలు, అద్దె బస్సులు, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత రేషన్ కార్డు, ఉచిత సన్న బియ్యం ఇస్తున్నామని అన్నారు. లక్ష్మీ ప్రియ నగర్, జనప్రియ నగర్ తారక నగర్ లల్లో రోడ్లు డ్రైనేజీలు వేసామని అన్నారు. త్వరలో నిజామాబాద్ కార్పొరేషన్ ఎన్నికలు వస్తున్నాయని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి, నిజామాబాద్ కార్పొరేషన్ అభివృద్ధికి తోడ్పాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, నిజామాబాద్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి అవుతుందని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. సిడిపి నిధులతో 10 లక్షల రూపాయలతో మహిళా భవనం కట్టిస్తానని హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్ కు ప్రహరీ కూడా నిర్మిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎడ్యుకేషన్ కు ఎక్కువ నిదులు ఇచ్చి ఇంటిగ్రేటెడ్ స్కూల్లో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. నిజామాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. నిజామాబాద్ ను స్మార్ట్ సిటీగా నిర్మించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. నిజామాబాద్ చుట్టూ రింగ్ రోడ్ కు ప్రతిపాదనలు పంపించామని అన్నారు. నిజామాబాద్ కార్పొరేషన్ ప్రజలు రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, యూత్ నాయకులు నరేష్, గుపన్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సందీప్ ముబారక్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిరంజీవి, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ హనుమండ్లు, మాజీ ఐసిడి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, లక్ష్మీ ప్రియ నగర్ కాలనీ అధ్యక్షులు రవి నాయక్ పాల్గొన్నారు.

న్యూజెర్సీ శ్రీ శివ విష్ణు దేవాలయంలో "నారీ శక్తి" మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం

న్యూజెర్సీ, ప్రజాబాట: న్యూజెర్సీలోని శ్రీ శివ విష్ణు దేవాలయం ప్రాంగణంలో సాయి దత్త పీఠం, సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో ఆధ్యాత్మికంగా ఉత్తేజకరమైన మీట్ అండ్ గ్రీట్ – నారీ శక్తి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ప్రముఖ సనాతన ధర్మ పరిరక్షకురాలు శ్రీమతి మాధవి లత కొంపెల్ల ముఖ్య అతిథిగా హాజరై, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, సమాజ సభ్యులను ఆధ్యాత్మికంగా ప్రేరేపించారు. సభను ఉద్దేశించి మాట్లాడిన శ్రీమతి మాధవి లత కొంపెల్ల, సనాతన ధర్మం యొక్క శాశ్వత ప్రాసంగికతను వివరించడంతో పాటు, ధార్మిక విలువల ద్వారా యువతకు మార్గనిర్దేశం చేయడం, ఆధ్యాత్మిక, సాంస్కృతిక చైతన్యంతో మహిళలను శక్తివంతం చేయడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. "సనాతన ధర్మం వ్యక్తులను, కుటుంబాలను, సమాజాన్ని బలోపేతం చేసే శాశ్వత సూత్రాలను అందిస్తుంది. మహిళలు ఆధ్యాత్మికంగా శక్తివంతమైతే, భవిష్యత్ తరాల కోసం ధర్మానికి స్తంభాలుగా నిలుస్తారు," అని శ్రీమతి మాధవి లత కొంపెల్ల పేర్కొంటూ, సంస్కృతి, విలువల పరిరక్షణలో మహిళల పాత్రను హైలైట్ చేశారు.

ఈ కార్యక్రమం మొత్తం శ్రీ శివ విష్ణు దేవాలయం ప్రాంగణంలో ప్రత్యక్షంగా నిర్వహించబడింది. అదేవిధంగా, దేవాలయ డిజిటల్ వేదికల ద్వారా లైవ్ స్ట్రీమింగ్ చేయబడడంతో, ఆలయ ప్రాంగణానికి బయట ఉన్న భక్తులు కూడా విస్తృతంగా పాల్గొన్నారు. దేవాలయ వ్యవస్థాపకులు, ఛైర్మన్ రఘుశర్మ శంకరమంచి మాట్లాడుతూ, "న్యూజెర్సీ శ్రీ శివ విష్ణు దేవాలయంలో శ్రీమతి మాధవి లత కొంపెల్లను ఆహ్వానించడం మా గౌరవంగా భావిస్తున్నాము. ఆమె వేద విజ్ఞానం, స్పష్టమైన ఆలోచన విధానం యువతను, పెద్దలను సనాతన ధర్మంతో మరింత లోతుగా అనుసంధానించేందుకు ప్రేరేపిస్తోంది. 'నారీ శక్తి' వంటి కార్యక్రమాలు ఆధ్యాత్మిక వికాసం, సాంస్కృతిక నిరంతరతను పెంపొందించాలనే మా లక్ష్యానికి అనుగుణంగా ఉన్నాయి," అన్నారు.

ఈ కార్యక్రమానికి అన్నివిధాలా సహకరించిన, సత్య నేమన, కృష్ణ గుడిపాటి, విలాస్ జంబుల లను రఘుశర్మ శంకరమంచి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడేందుకు గ్లోబల్ హిందూ హెరిటేజ్ ఫౌండేషన్, దేవాలయ ట్రస్టీలు, వాలంటీర్లు, సిబ్బంది సమిష్టిగా అహర్నిశలు కృషి చేశారు.

శ్రీ శివ విష్ణు దేవాలయం, న్యూజెర్సీ, సాయి దత్త పీఠం, సాంస్కృతిక కేంద్రం సనాతన ధర్మాన్ని ఆధారంగా చేసుకుని, ఆధ్యాత్మిక విద్య, సాంస్కృతిక చర్చలు,సమాజ సేవలకు వేదికలుగా నిరంతరం సేవలందిస్తున్నాయి.

ఈ సందర్భంగా, కార్యక్రమ నిర్వాహకులు ప్రత్యేకంగా రూపొందించిన మూడు వీడియో క్లిప్స్‌ను ప్రదర్శించారు. ఈ క్లిప్స్ ద్వారా శ్రీమతి మాధవి లత, డా. ప్రకాశరావు, రఘుశర్మ శంకరమంచి సనాతన ధర్మ పరిరక్షణకు, ఆధ్యాత్మిక సేవలకు, సమాజానికి చేసిన సేవలను హృద్యంగా ఆవిష్కరించారు. ఈ వీడియోలు ప్రేక్షకుల్లో విశేష స్పందనను పొందాయి. అనంతరం, దేవాలయ ఆలయ మర్యాదలతో మాధవీ లకి వేద ఆశీర్వచనం అందించారు రఘుశర్మ. అదేవిధంగా, "సనాతనం శ్వాసగా" అనే ఆధ్యాత్మిక భావనతో రూపొందించిన వీడియో పాటను ఈ కార్యక్రమంలో అధికారికంగా శ్రీమతి మాధవి లత విడుదల చేశారు. ఈ పాటను ఎడిసన్ లో నివసిస్తున్న ప్రముఖ రచయిత శ్రీ. కంభమ్మెట్టు శేషగిరిరావు (గిరి) రచించగా, విలాస్ రెడ్డి జంబుల, కొల్లా శ్రీనివాసరావు (వాసు) సంయుక్తంగా నిర్మాణం చేశారు. సనాతన ధర్మం మన జీవన విధానంలో శ్వాసలా భాగమై ఉండాలనే సందేశంతో రూపొందిన ఈ పాట , భక్తుల హృదయాలను ఆకట్టుకుంది. ఈ ప్రత్యేక కార్యక్రమాలు నారీ శక్తి వేదికకు మరింత ఆధ్యాత్మిక వైభవాన్ని తీసుకువచ్చి, సనాతన ధర్మంపై సమాజంలో అవగాహనను మరింత బలోపేతం చేశాయి.

కార్యక్రమం ముగింపు సందర్భంగా, విలాస్

జంబుల వేదికపై ధన్యవాదాల తీర్మానాన్ని (Vote of Thanks) సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథి శ్రీమతి మాధవి లత కొంపెల్లకి, దేవాలయ వ్యవస్థాపకులు, ట్రస్టీలు, నిర్వాహకులు, వాలంటీర్లు, సిబ్బంది కార్యక్రమానికి హాజరైన భక్తులు, ప్రేక్షకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నారీ శక్తి వంటి కార్యక్రమాలు సనాతన ధర్మ పరిరక్షణకు, సమాజ ఆధ్యాత్మిక చైతన్యానికి ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.

వాస్తవం తనిఖీ: ఆర్ఎస్ఎస్ అధినేత

మోహన్ భాగవత్ పై అసత్య ప్రచారం; నిజానిజాలేంటి ?

ప్రజాబాట ప్రతినిది: ఈ మధ్య ఆర్ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ జీకి పెళ్లయిందంటూ...వారి కూతురు పేరు రవీనా శర్మ అని, ఆమె రష్యాలో మెడిసిన్ చదువుతోందంటూ రయీస్ ఖాన్ అనే ముస్లింతో ప్రేమలో సోషల్ మీడియాలో ఒక పోస్టు చక్కర్లు కొడుతోంది. ఈ పోస్టుపై కొందరు నెటిజన్లు తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. భారతదేశాన్ని హిందూదేశంగా మార్చాలని చూసే వ్యక్తి కూతురే ముస్లింతో ప్రేమలో ఉందంటూ కొందరు అసహ్యంగా కామెంట్లు కూడా చేస్తున్నారు. మరికొందరేమో ఇదంతా అసత్యమని, ఆర్ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ పై కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ చెబుతున్నారు. నిజానికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సర్‌సంఘ్ చాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ బ్రహ్మచారి. వారు నిత్యం దేశసేవలో నిమగ్నమై ఉన్నారు. తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ పోస్టు నిజానిజాలేంటో మనం గమనిస్తే.. ఆ మహిళ గుజరాత్‌కు చెందిన బ్యూటీ నిపుణురాలు డింపుల్ అహుజా అని, ఆమెకు మోహన్ భాగవత్ కుటుంబంతో ఎలాంటి సంబంధం లేదని తేలింది. గుజరాత్‌కు చెందిన బ్యూటీషియన్ డింపుల్ అహుజా అనే మహిళ లగ్జరీ సెలూన్ బ్రాండ్ నెయిల్డ్ ఇట్ వ్యవస్థాపకురాలు మరియు CEO కూడా.. డింపుల్ అహుజా అభిమాని ఖాతాలో వైరల్ ఫోటో తీసిన వీడియో గురించి డింపుల్ మేనేజర్ మయూర్‌ను సంప్రదించగా... డింపుల్ గుజరాత్‌లోని బరోడాకు చెందినదని, మోహన్ భాగవత్ కుటుంబంతో ఆమెకు ఎటువంటి సంబంధం లేదని ఆయన వివరించారు. "డింపుల్ వివాహిత, ఆమె భర్త హిందూ పంజాబీ. పోస్ట్‌లోని కంటెంట్ పూర్తిగా తప్పు. పోస్ట్‌లోని ఫోటో డింపుల్ తన బ్యూటీ ప్రొడక్ట్స్‌లో ఒకదాని ప్రమోట్ చేయడానికి చేసిన వీడియో తీసుకోబడింది. ఆమె ఫోటోను దుర్వినియోగం చేయడంపై వారు పోలీసులకు ఫిర్యాదు కూడా చెప్పారు. కేవలం ఇది మాత్రమే కాదు, 2019 ప్రారంభంలో నటి ఊర్మిళ మోహన్ భాగవత్ మేనకోడలు అని, ముస్లింను వివాహం చేసుకున్నట్లు గుర్తించూ ఒక వాదన వైరల్ అయింది. ఊర్మిళ కాశ్మీరీ మోడల్ వ్యాపారవేత్త మొహ్సిన్ మీర్ అక్తర్‌ను వివాహం చేసుకుంది, కానీ ఆమెకు మోహన్ భాగవత్ లేదా ఆయన కుటుంబంతో ఎటువంటి సంబంధం లేదు. ఈ రకమైన పోస్టులు చూస్తుంటే ఎవరో కావాలనే ఆర్ఎస్ఎస్ పేరు ప్రతిష్టలను దెబ్బతీయడానికి, సర్‌సంఘ్‌చాలక్ జీని తప్పుడు కోణంలో చూపించడానికి ప్రయత్నమేనన్నది సుస్పష్టం.

న్యూస్ రీల్

బంగ్లాదేశ్ లో మరో దాష్టీకం..

హిందువును కొట్టిచంపిన ఛాందసులు

ప్రజాబాట ప్రతినిది: బంగ్లాదేశ్ లోని హిందూ సమాజానికి అస్సలు రక్షణ లేకుండా పోతోంది. ఇంత జరుగుతున్నా.. అక్కడి ప్రభుత్వం మాత్రం తగిన చర్యలు తీసుకోవడం లేదు. నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రవర్తిస్తోంది. తాజాగా కాలిగంజ్ ప్రాంతంలో మరో హిందువుని కొట్టి చంపారు. అక్కడ ఓ దుకాణాన్ని నడుపుకుంటూ జీవిస్తున్న లైటన్ చంద్రదాస్ అనే హిందువుపై ఛాందసులు దాడిచేసి, అమానవీయంగా కొట్టి చంపారు. కాలిగంజ్ అనే ప్రాంతంలో తన దుకాణంలో జరిగిన వివాదంలో ఒకర్ని రక్షించడానికి ప్రయత్నించినప్పుడు చంద్రదాస్ ను ఛాందస గ్రూపు కొట్టి చంపేసింది. ఏమాత్రం కనికరం లేకుండా, ఛాందస గుంపు కొట్టి చంపేసింది. తన దుకాణంలోని ఉద్యోగిని కాపాడడానికి చంద్రదాస్ జోక్యం చేసుకున్నప్పుడు, అకస్మాత్తుగా ఛాందస మూక అతడ్ని చుట్టముట్టి,

కొట్టిచంపారు. ప్రత్యక్ష సాక్ష్యుల ప్రకారం చంద్రదాస్ పై రావడం రావడమే పిడిగుద్దులు, తన్నులతో ఛాందస మూక దాడి చేసిందని తెలుస్తోంది. దీని తర్వాత పారతో కొట్టారు. దీంతో అక్కడికక్కడే మరణించాడు.

50 కుటుంబాల నుంచి 150 మంది

ఘర్ వాపసీ.. తిరిగి హిందూ ధర్మంలోకి

ప్రజాబాట, ఛత్తీస్ గఢ్: ఛత్తీస్ గఢ్ లోని మహాసముంద్ జిల్లాలో 50 కుటుంబాలకు సంబంధించిన 104 మంది క్రైస్తవాన్ని వీడి, తిరిగి హిందూ ధర్మంలోకి వచ్చేశారు. వీరంతా సనాతన ధర్మాన్ని స్వీకరించారు. తామంతా క్రైస్తవ మిషనరీలు పెట్టిన ప్రలోభాలకు గురయ్యామని, మంచి భవిష్యత్తు, ఆర్థికం, ఆరోగ్యం విషయంలో ప్రలోభాలకు గురి చేశారని వెల్లడించారు. వీటితోనే తాము అటు వైపు ఆకర్షితులయ్యామని, కానీ అసలు విషయాన్ని తెలుసుకొని, తిరిగి స్వధర్మంలోకి వచ్చేశామన్నారు. స్వామి సుమేధానంద్ వేద గురుకులంలో ఈ ఘర్ వాపసీ కార్యక్రమం జరిగింది. ఐదు రోజుల పాటు జరగ్గా, సంప్రదాయబద్ధ కార్యక్రమాలన్నీ చేసి, వారందర్నీ హిందూ ధర్మంలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమాన్ని మహర్షి దయానంద్ మఠం ఛారిటబుల్ ట్రస్ట్ మరియు స్వామి సుమేదానంద్ వేద గురుకుల్ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ ప్రదేశం మా రుద్రేశ్వరి పవిత్ర భూమిగా ప్రసిద్ధి చెందింది. ఈ సందర్భంగా తిరిగి హిందూ ధర్మంలోకి వచ్చిన వారి పాదాలను సంప్రదాయకంగా కడిగి, వేద మంత్రాలతో,వారందర్నీ ఆహ్వానించారు. ప్రబల్ ప్రతాప్ సింగ్ జుదేవ్ ఈ సమాచారాన్ని ట్విట్టర్‌లో పంచుకున్నారు మరియు ఛత్తీస్‌గఢ్‌ను ఎప్పటికీ బెంగాల్‌గా మారకుండా చూసుకుంటామన్నారు. మతం మారిన అనేక కుటుంబాల నుండి 104 మంది పాదాలను కడిగి, వారిని తిరిగి సనాతన ధర్మంలోకి తీసుకువచ్చే అదృష్టం తనకు లభించిందని ఆయన అన్నారు.



దేశ విభజన హృదయవిదారకం..

నేటి తరం అర్థం చేసుకోవాలి : సుధామూర్తి

ప్రజాబాట, జైపూర్: రాజ్యసభ ఎంపీ, రచయిత్రి సుధామూర్తి దేశ విభజనపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ విభజనకు దారితీసిన పరిస్థితులను, దేశ చరిత్రను నేటితరం పిల్లలు తప్పనిసరిగా అర్థం చేసుకోవాలన్నారు. జైపూర్ వేదికగా జరుగుతున్న జైపూర్ సాహిత్య వేడుకల్లో సుధామూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ విభజనపై వ్యాఖ్యలు చేశారు. దేశ విభజన జరగడం తప్పని, భవిష్యత్తులో అలాంటివి జరగకుండా చూసుకోవాలని అభిప్రాయపడ్డారు. దేశ విభజనపై అవగాహన చేసుకోవడంలో యువతకు సహకరించేందుకు ఆయా సున్నిత అంశాలపై తాను తాజా పుస్తకం 'ది మ్యాజిక్ ఆఫ్ ది లాస్ట్ ఎర్నింగ్స్'లో వివరించానని పేర్కొన్నారు. భారత సంప్రదాయాలు, దేశ భాషల గురించి తెలియని ఓ వ్యక్తి ఒక పెన్సిల్ తీసుకొని గీత గీసి.. 'ఇప్పటి నుంచి ఈ భూమి ఇకపై మీకు చెందదు. అది విదేశీ భూభాగం అవుతుంది' అని చెప్పారని, అది ఎంత హృదయ విదారకరమని సుధామూర్తి అన్నారు. తన అల్లుడు, బ్రిటీష్ మాజీ ప్రధాని రిషి సునాక్ కుటుంబం గురించి చెబుతూ.. నేడు పాకిస్థాన్‌లో ఉండే ప్రాంతానికి చెందిన సునాక్ తాత దేశ విభజన సమయంలో అక్కడి నుంచి ఇల్లు, వ్యాపారాలు అన్నీ వదులుకొని, బలవంతంగా వెళ్లిపోవాల్సి వచ్చిందన్నారు.''దేశ విభజన సమయంలో, అతను తన వ్యాపారం, ఇల్లు, డబ్బును వదిలి ఆఫ్రికాకు వెళ్ళాల్సి వచ్చింది. అక్కడ అతను తన జీవితాన్ని తిరిగి ప్రారంభించాడు. తరువాత అతను లండన్‌కు మకాం మార్చాడు.ఆ సమయంలో సునక్ వయసు పదేళ్లు. ఆ కుటుంబం రెండు సార్లు తమ ఇంటిని కోల్పోయింది. అయినా, వారు ధైర్యంతో జీవితాన్ని మళ్లీ మొదటి నుండి ప్రారంభించారు. ఆ పోరాటం మరియు కృషి ఫలితమే వారు నేడు ఉన్నత స్థితిలో వున్నారు. '' అని వివరించారు. ఒక సారి తాను పాక్‌కి వెళ్లిన సమయంలో అక్కడి మ్యూజియంకి వెళితే.. విదేశీయురాలినని ఎక్కువగా ఛార్జ్ చేశారని, ఒకప్పుడు అద మన అఖండ భారతంలో భాగమే కదా.. అంటూ గుర్తు చేసుకున్నారు. కానీ ఇప్పుడు సరిహద్దుల కారణంగా వేరే దేశం అయ్యిందన్న ఆలోచన తనను బాధపెట్టిందన్నారు. ప్రస్తుతం మనం అనుభవిస్తున్న ప్రాంతం గానీ, స్వేచ్ఛ గానీ ఊరికే రాలేదన్న విషయాన్ని ప్రస్తుత తరానికి చెప్పాలనుకుంటున్నానని, మన పూర్వీకులు ఎంతో కష్టపడి వాటిని సాధించారన్నారు. ఎంతో మంది ఇళ్లను కోల్పోయినా.. సంకల్పంతో వారి జీవితాలను పునర్నిర్మించుకున్నారన్నారు. ఈ విషయాలన్నీ తెలియజేసేందుకు ''ది మ్యాజిక్ ఆఫ్ ది లాస్ట్ ఇయర్ రింగ్స్'' అన్న పుస్తకం రాశానని వెల్లడించారు. తన మనమరాలు అనౌష్క శర్మను ఆధారంగా చేసుకొనే ఈ పుస్తకంలోని ప్రధాన పాత్రను తీర్చిదిద్దనట్లు సుధామూర్తి తెలిపారు.